## ఢిల్లీ పేలుడు ఘటన

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం జరిగిన పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఈ దుర్ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోవడంతో మొత్తం మృతుల సంఖ్య 13కి చేరింది. వివరాల్లోకి వెళితే.. సోమవారం సాయంత్రం జరిగిన తీవ్రస్థాయి పేలుడులో పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | శుక్రవారం | 14-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:286 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు

# ఏర్పాట్లు పూర్తి

- యూసుఫ్‌గూడ స్టేడియంలో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం
- 10 రౌండ్లలో లెక్కింపు.. మధ్యాహ్నానికల్లా ఫలితం వెల్లడి
- కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత

**హైదరాబాద్,నవంబర్13,(నిజం చెప్తుతాం)**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితంపై నెలకొన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనుంది. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఈ కౌంటింగ్ జరగనుంది.నియోజకవర్గంలోని 407 పోలింగ్ కేంద్రాల ఓట్లను మొత్తం 10 రౌండ్లలో లెక్కించనున్నారు.ఇందుకోసం 42 టేబుళ్లను సిద్ధం చేశారు. సాధారణంగా 14 టేబుళ్లనే వినియోగిస్తున్నప్పటికీ, ఇది ఉప ఎన్నిక కావడం, సిబ్బంది అందుబాటులో ఉండటంతో లెక్కింపును వేగంగా పూర్తి చేసేందుకు ఎక్కువ టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు.

# బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది

- మంత్రి పదవి కోసం తానెప్పుడూ అడగలేదన్న పీసీసీ అధ్యక్షుడు
- మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఢోకా లేదని ధీమా
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు తమదేనన్న మహేశ్
- డీసీసీ అధ్యక్షుల నియామకంపై త్వరలో ప్రకటన ఉంటుందని వెల్లడి
- రేవంత్‌రెడ్డితో గ్యాప్ లేదు.. మంత్రి పదవిపై ఆరాటపడట్లేదు: మహేశ్ గౌడ్



**హైదరాబాద్,నవంబర్13,(నిజం చెప్తుతాం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని, తామిద్దరం పూర్తి సమన్వయంతోనే పనిచేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మంత్రి పదవిపై తాను ఆరాటపడటం లేదని, పీసీసీ అధ్యక్షుడిగానే ఎంతో సంతోషంగా ఉన్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తనకు పూర్తి సహకారం అందిస్తున్నారని, మంత్రి పదవి కావాలని తాను ఎప్పుడూ అడగలేదని ఆయన స్పష్టం చేశారు.బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలపై మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ఎంపిక చేయడం తమకు కలిసి వచ్చిందన్నారు.



### రూ. 3 వేలు పెరిగిన

# బంగారం ధర

- హైదరాబాద్‌లో రూ. 1,31,500కు చేరిన పసిడి ధర
- రూ. 1,17,000 పైన పలుకుతున్న 22 క్యారెట్ల బంగారం
- రూ. 1,71,000 పైకి చేరుకున్న కిలో వెండి ధర

బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ నగరంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజులో రూ. 3 వేలకు పైగా పెరిగి రూ. 1,31,500కు చేరింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,17,000 పైన పలుకుతోంది. కిలో వెండి ధర ఒక్కరోజులో రూ. 10 వేలకు పైగా పెరిగి రూ. 1,71,300కు చేరుకుంది. ఇటీవలి కాలంలో దాదాపు స్థిరంగా ఉన్న బంగారం ధరలు, తాజాగా మరోసారి పెరుగుతూ ఉండడం గమనార్హం.



### ఏపీకి మరోసారి భారీ

# వర్ష సూచన

- బంగాళాఖాతంలో నవంబర్ 17న కొత్త అల్పపీడనం
- 17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక

**అమరావతి,నవంబర్13,(నిజం చెప్తుతాం)**

ఇప్పటికే ఏపీలో చలి తీవ్రతతో ప్రజలు ఇబ్బంది పడుతుండగా, వాతావరణ శాఖ మరో కీలక హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. నవంబర్ 17, 18 తేదీల్లో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

### ఒక్క సిరా చుక్క

# లక్ష మెదళ్లకు కదలిక

- ప్రజాకవి కాళోజీ నారాయణ రావు వర్ధంతి నేడు
- ఆయనకు నివాళులర్పించిన మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత
- అణచివేతను ఎదిరించిన గొప్ప తత్వం ఆయనదని ప్రశంస



**హైదరాబాద్,నవంబర్13,(నిజం చెప్తుతాం)**

ప్రజాకవి, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత కాళోజీ నారాయణ రావు వర్ధంతి సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆయనకు ఘన నివాళులర్పించారు. కాళోజీ తెలంగాణ గడ్డ గర్వించదగ్గ కలం యోధుడని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఓ సందేశాన్ని పోస్ట్ చేశారు."ఒక్క సిరా చుక్క.. లక్ష మెదళ్లకు కదలిక అంటూ అక్షరాలను ఆయుధాలుగా చేసి, పాలకులపైకి ఎక్కుపెట్టిన తెలంగాణ తొలిపొద్దు కాళోజీ" అని కవిత తన పోస్టులో పేర్కొన్నారు. అణచివేత, అన్యాయం ఎక్కడ, ఏ రూపంలో ఉన్నా దానిని ధైర్యంగా ఎదిరించిన తత్వం ఆయనదని ప్రశంసించారు.

### అమరావతి పనుల వేగవంతానికి రూ.9,000 కోట్ల

# రుణ సేకరణకు ఆమోదం

- ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.1,500 కోట్ల సమీకరణ
- నాబ్‌ఫిడ్ నుంచి మరో రూ.7,500 కోట్ల భారీ రుణం
- ఈ రుణానికి రాష్ట్ర ప్రభుత్వమే హామీ ఇస్తూ ఉత్తర్వులు
- రాజధాని అమరావతి అభివృద్ధికి మరో కీలక నిర్ణయం తీసుకున్న ఏపీ సర్కార్



**అమరావతి,నవంబర్13,(నిజం చెప్తుతాం)**

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించేందుకు అవసరమైన నిధుల సమీకరణపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా, వివిధ ఆర్థిక సంస్థల నుంచి మొత్తం రూ.9,000 కోట్ల రుణాలు తీసుకునేందుకు అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతిలో మౌలిక వసతుల కల్పనను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం, ఈ నిధులతో పనులకు కొత్త ఊపు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఎర్రకోట పేలుడు ఉగ్రచర్యే..

- అధికారికంగా ప్రకటించిన కేంద్రం
- దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన జైషే మహ్మద్ ఉగ్రసంస్థ ప్రమేయం
- అరెస్టయిన డాక్టర్ల ఫోన్లలో పాక్ హ్యాండ్లర్లతో టెలిగ్రామ్ చాట్స్
- ఫరీదాబాద్ మాడ్యూల్ పట్టుబడటంతోనే పేలుడు జరిగిందన్న అనుమానాలు
- అరెస్టయిన డాక్టర్లు టర్కీలో పర్యటించినట్లు నిర్ధారించిన అధికారులు

**న్యూఢీల్లీ,నవంబర్13,(నిజం చెప్తుతాం)**

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనను కేంద్ర ప్రభుత్వం "ఉగ్రచర్య"గా అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 10వ తేదీన జరిగిన ఈ దుర్ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది.బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భద్రతా కమిటీ సమావేశం



అనంతరం ప్రభుత్వం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. "నవంబర్ 10వ తేదీ సాయంత్రం ఎర్రకోట వద్ద కారు పేలుడు రూపంలో దేశ వ్యతిరేక శక్తులు ఘోరమైన ఉగ్రదాడికి పాల్పడ్డాయి. ఉగ్రవాదంపై దాని అన్ని రూపాల్లోనూ జీరో టాలెరెన్స్ విధానానికే భారత్ కట్టుబడి ఉందని కేబినెట్ పునరుద్ఘాటిస్తోంది"




### ఖైదీల ముందస్తు విడుదలపై 5 రాష్ట్రాలకు

# సుప్రీం డెడ్‌లైన్

- విధానాల అమలుకు రెండు నెలల తుది గడువు
- ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా ఐదు రాష్ట్రాలకు ఆదేశాలు
- విధానాల అమలును పర్యవేక్షించనున్న హైకోర్టులు

**న్యూఢీల్లీ,నవంబర్13,(నిజం చెప్తుతాం)**

ఖైదీల ముందస్తు విడుదల (రెమిషన్) విధానాలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైన ఐదు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు చివరి అవకాశం ఇచ్చింది. అస్సాం, హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు రెండు నెలల్లోగా ఈ విధానాలను సంపూర్ణంగా అమలు చేయాలని గురువారం గడువు విధించింది.జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం..



# విశాఖలో పెట్టుబడుల జోష్

- విశాఖలో రేపటి నుంచి సీఐఐ 30వ భాగస్వామ్య సదస్సు
- సదస్సుకు ముందే పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు సమావేశాలు

ఏపీని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. విశాఖపట్నం వేదికగా రేపు, ఎల్లుండి (శుక్ర, శనివారాలు) జరగనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం సర్వం సిద్ధమైంది. ఈ సదస్సు ప్రారంభానికి ఒక రోజు ముందే సీఎం చంద్రబాబు గురువారం పారిశ్రామికవేత్తలు, విదేశీ ప్రతినిధులతో వరుస సమావేశాల్లో బిజీబిజీగా గడుపుతున్నారు.

# గంగారం యువకుడు విష్ణు ప్రతిభకు నిదర్శనం

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 13(నిజం న్యూస్)గంగారం మండలానికి చెందిన ప్రతిభావంతుడైన యువకుడు విష్ణు తన వినూత్న ఆలోచనతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. వృత్తిగా వెల్డింగ్ పనులు చేసుకుంటూ ఉండే విష్ణు, మూలకు పడి ఉన్న ఇనుప ముక్కలను వినియోగించి ఒక వినూత్న ద్విచక్ర సైకిల్‌ను తయారు చేశాడు.తన సృజనాత్మకతతో రూపొందించిన ఈ సైకిల్‌ను చూసిన వారందరూ ప్రశంసిస్తున్నారు. సాధారణంగా ఉపయోగం లేని ఇనుప ముక్కలను వినియోగించి ఇంత అద్భుతమైన వాహనాన్ని తయారు చేయడం ద్వారా విష్ణు "సృజనకు సాధనాలు అవసరం కాదు, ఆలోచన చాలు" అని నిరూపించాడు. గ్రామంలోనే తయారైన ఈ ప్రత్యేక సైకిల్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.



# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జడ్చర్ల నవంబర్ 13,(నిజం చెపుతాం) రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల గృహ నిర్మాణం వేగంగా కొనసాగుతోందిఎక్వాయపల్లిలో నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిజడ్చర్ల మండలంలోని ఎక్వాయపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును నేడు జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% "ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కలగాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యంమని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పేదల గృహాల నిర్మాణం వేగంగా సాగుతోందనీ అన్నారు.ప్రతి అర్హుడికి గౌరవప్రదమైన వసతి కల్పించడమే మా ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ని ఘనంగా స్వాగతించారు.కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్థులు,అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎం పి హెచ్ డబ్ల్యూ(ఫిమేల్) విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం - ఆరోగ్యమే మహాభాగ్యం





**- హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ మూసా మొహమ్మద్ విద్యార్థినులకు ఆరోగ్య సూచనలు**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 13(నిజం న్యూస్)పర్వతగిరి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి) పర్వతగిరి ఆధ్వర్యంలో ఎంపీహెచ్ (ఫిమేల్) విద్యార్థినుల కోసం ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీ మూసా మొహమ్మద్ ప్రధాన వక్తగా పాల్గొని విద్యార్థినులకు ఆరోగ్య ప్రాముఖ్యతపై విలువైన సూచనలు అందించారు.

మూసా మొహమ్మద్ మాట్లాడుతూ

"ఆరోగ్యం అంటే కేవలం వ్యాధిలేకపోవడం కాదుబీ అది శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సుతో కూడిన సంపూర్ణ ఆరోగ్య స్థితి" అని చెప్పారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) నిర్వచనాన్ని ప్రస్తావిస్తూ ఆయన విద్యార్థినులకు శారీరక పరిశుభ్రత, సమతుల ఆహారం, మానసిక ప్రశాంతత, వ్యాయామం మరియు పర్యావరణ పరిశుభ్రత వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు.

ఆరోగ్య రంగంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి మహిళ తన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా కుటుంబం మరియు సమాజం ఆరోగ్యవంతంగా ఉండగలదని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థినులు చురుకుగా పాల్గొని అనేక ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా ఎంపీహెడబ్ల్యూ విద్యార్థినుల్లో ఆరోగ్యంపై అవగాహన, బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యమని పిహెచ్‌సీ సిబ్బంది తెలిపారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని పిహెచ్‌సీ పర్వతగిరి సమన్వయంతో నిర్వహించారు.

# రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు

**- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పైడిపల్లి రమేష్**



జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం)నవంబర్ 13:రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీసీల ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విద్యా, ఉద్యోగ , రాజకీయ రంగాల్లో కల్పించాలని ఒకరోజు దీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ.. దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ వెనుకబడినారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. బీసీలకు రిజర్వేషన్ సాధించాలంటే అన్ని రాజకీయ పార్టీలు, బీసీ ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా పోరాడవలసిన ఆవశ్యకత ఏర్పడిందని రానున్న రోజుల్లో బీసీ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తూ రిజర్వేషన్లు సాధించేంతవరకు ముక్కవోని దీక్షతో అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీల కోసం ఎవరు మద్దతిచ్చిన వారి మద్దతు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం మా వాటా మాకు కావాలి – మా అధికారం మాకు కావాలి అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి.42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ తో పాటు బీసీ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటి కో కన్వీనర్లు బర్ల గట్టయ్య పటేల్,గుమ్మడి ప్రదీప్ పటేల్, అమృత అశోక్ కురుమ, ఆర్గనేటర్ శేఖర్ నాని, బీసీ జేఏసీ మహిళా చైర్మెన్ మేకల రజిత, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు తాటికంటి రవి కుమార్, బీసీ అజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్, జేఏసీ మహిళ నాయకులు పుట్టపాక పుష్ప, ఓరుగంటి లక్ష్మి, చింతల లత, బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షులు బీమానాథుని సత్యనారాయణ, కురుమ సంఘం జిల్లా కన్వీనర్ కోరే సుధాకర్, గౌడ సంఘం జిల్లా నాయకులు తాటి అశోక్ గౌడ్, ముంజల రవీందర్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు నారగోని ఎల్లస్వామి, ఎంజల రమేష్, బాలాగోని రమేష్, కంచు రాజేందర్, మాధవాచారి, బీసీ దీక్షకు మద్దతుగా బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్, బీసీ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు కౌటం రవి పటేల్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి ముద్దమల్ల భార్గవ్ ,బీజేపీ రాష్ట్ర నాయకులు దొంగల రాజేందర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు గీసా సంపత్ తెలిపారు. జేఏసీ యూత్ నాయకులు పూర్ణ యాదవ్, రేగళ్ల వంశీ, కాల్లోజు దిలీప్,గుజ్జెటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ మరమ్మతులు చేయించిన 1వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 13(నిజం న్యూస్)నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం గారు, ప్రజల విజ్ఞప్తిపై మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలను మరమ్మతు చేయించడంలో ముందుండి చర్యలు తీసుకున్నారు.ఇళ్లలో నీటి సరఫరా అంతరాయం కలుగుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో, ఆయన మున్సిపల్ అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చి శిరంశేటి నగేష్, దంచనాదుల రాజు, కొల్లాపురం సాంబయ్య, గట్ల సందీప్, కాసుల విజయ, ఎంసీపీఐ కాలనీ సరోజన గారి ఇంటి ముందు లీకేజీలకు మరమ్మతులు చేయించారు.తదుపరి ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా వార్డులో ఎక్కడ చెత్త అక్కడే ఉంది. డ్రైనేజీలు సరిగా తీయడం లేదు. రోడ్ల పక్కన పిచ్చి మొక్కలు పెరిగిపోతున్నాయి. పేపర్ ప్రకటనలు ఇచ్చిన తరువాత కూడా అధికారులు పట్టింపు చూపడం లేదు. డ్రైనేజీలు తీసిన తర్వాత మురికిని పక్కనే వదిలేస్తున్నారు. చెత్తను తక్షణమే డంపింగ్ యార్డ్‌కు తరలించాలి," అన్నారు.అలాగే ఆయన మున్సిపల్ అధికారులను ఉద్దేశించి తెలిపారు డ్రైనేజీ కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయడం అత్యవసరం. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం వెంటనే చర్యలు తీసుకోవాలి," అని విజ్ఞప్తి చేశారు.

# ప్రతి రైతుకు పంట నష్టపరిహారం అందించాలి -ఎకరాకు □25,000 చెల్లించాలి : ఎం.సి.పి.ఐ (యు) డిమాండ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 13(నిజం న్యూస్)నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో ఈరోజు ఎం.సి.పి.ఐ (యు) పార్టీ నాయకులు పంట నష్టపరిహారం కోసం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ "అకాల వర్షాల కారణంగా వేలాది ఎకరాల్లో పంటలు నాశనం అయ్యాయి. రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. అయినా ప్రభుత్వం కేవలం కొద్ది ప్రాంతాల్లోనే నష్టం గుర్తించడమే సరిపెట్టుకుంది. ఐదు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నప్పటికీ, కేవలం ఒక లక్ష ఎకరాల్లోనే నష్టం నమోదైందని చెప్పడం సరైనది కాదు," అన్నారు.నాయకులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి పంట వేసిన ప్రతి రైతుకూ ఎకరానికి రూ.25,000 చొప్పున నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి. రైతుల పట్ల వివక్షత ప్రదర్శించడం తగదు. వెంటనే పంట నష్టం అంచనా వేసి, రైతాంగాన్ని ఆదుకోవాలి," అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కలకోట్ల యాదగిరి, విద్యార్థి సంఘ నాయకులు కల్లేపల్లి రాకేష్, అజయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ గడ్డపై సీపీఐ పార్టీకి వందేళ్లు పూర్తి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

**- జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ**



మోటకొండూరు:నవంబర్ 13(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం కామ్రేడ్ బోడిగే సుదర్శన అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారత కమ్యూనిస్టు పార్టీని స్థాపించి వంద సంవత్సరాలు అవుతుంది,1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుంటుంది భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలిత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ శతా వసంతాల ఉత్సవాలను పార్టీ ఆవిభవించి కాన్పూర్లో 1924 డిసెంబర్ 26న ప్రారంభమైన దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సాహ పూరితంగా పూర్వకంగా జరుగుతున్నాయి,బ్రిటిష్ వారి నుండి మన దేశాన్ని విముక్తి కొరకు రాజీలేని పోరాటలు చేసినందునే ఆనాడు మన పార్టీపై నిషేధం విధించారు, కాన్పూర్ మిరిటి పేష వర్ తదితర కుట్ర కేసులు పెట్టి నాయకులను జైల్లో నిర్బంధించారు, అయినప్పటికీ కార్మిక,విద్యార్థి,యువజన, రైతు మహిళ తదితరి ప్రజా సంఘాలను నిర్మించి వెట్టిచాకిరి విముక్తి కొరకు కార్మికుల కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజిలేని పోరాటలు సిపిఐ పార్టీ నిర్ణయించింది, ఈ శతాబ్దకాలంలో ఎన్నో పోరాటాలు అనేక త్యాగాలు ఎంతో మంది అమర వీరులు రక్త తర్ప నతోఎన్నో విజయాలను సాధించి భారత దేశ రాజకీయాల చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగానిసత్యనారాయణ మాట్లాడుతూ...కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తికై నిరంకుశ నిజామును గద్దె దించడానికి జరిగిన మహ తరతెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వెయ్యి మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాలు విముక్తి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది ఆనాటి సాయుధ పోరాటంలో అనేక ఉద్యమాలకు అనేకమంది వీరులకు జన్మనిచ్చిన స్ఫూర్తితో నేటికీ తెలంగాణ అంటే పోరాట గడ్డగా బాషీలు తున్నది పున్న ప్ర వాయిల్లారాతె బాగాలాంటి విరోచిత్ర పోరాటాలను చేసిన చరిత్ర సిపిఐ ది ఫలితంగానే పాలకులు, భూ సంస్కరణ చట్టాన్ని బ్యాంకుల జాతీయ కరనఅనేక సంస్కారాలను చేయాల్సి వచ్చింది పోరాటాల ద్వారానే దేశానికి అనేక కార్మిక సంక్షేమ చట్టాలను సాధించింది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని ముగింపు సభ ఖమ్మం జిల్లాలో లక్షలాది మందితో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం,మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు,మండల కార్యవర్గ సభ్యులు మంచాల రాజమ్మ,బోళ్ల శీను,మండల కౌన్సిల్ సభ్యులు సూదగాని వెంకన్న,పల్లె శీను,సూర్యనారాయణ,ఎండి, షంషుద్దీ,పైలరామ్ రెడ్డి,గువ్వ వెంకన్న,పల్లె శీను,నాగచారి,బొంగు బిక్షం,నల్ల బిక్షం,శనిగారం భాగ్యమ్మ,మెట్టు యాదయ్య,గంగాపురం అంజయ్య,బీరకాయల మధు,గొట్టిపాముల సునీల్ కుమార్,రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ.**

తుర్కపల్లి, నవంబర్ 13(నిజం చెపుతాం) :సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చౌక్ల తండా గ్రామ కుటుంబాల సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టు పనులు 90 శాతం నిర్మాణం పూర్తయిందని అధికారులు చెబుతున్నా ఎందుకు నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం రైతులకు సాగు తాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. నిర్వాసితులకు సంబంధించిన గ్రామమైన చోక్లా తండకు నేటి వరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని సుమారు 16 సంవత్సరాల నుండి ప్రాజెక్టు పనులు ప్రారంభమైన నేటి వరకు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గ్రామంలో భూ నిర్వాసితులు భూములు అమ్ముకోలేక పిల్లల పెళ్లిళ్లు చేయలేక, అప్పులు కట్టుకోలేక నానా... అవస్థలు పడుతున్నారని సర్వే సందర్భంగా గ్రామస్తులు తెలిపారని అన్నారు. మార్కెట్ రేటు వేరు రిజిస్ట్రేషన్ రేటు వేరు అని రైతులు రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం భూములు కోల్పోతున్నారని అయినప్పటికీ నష్టపరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని 2013 భూసేకరణ చట్ట ప్రకారం భూమికి భూమి ఇవ్వాలని భూ నిర్వాసితులకు ఇండ్లు ఇండ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి.... కట్టించి నిర్వాసితులను ఆదుకోవాలని అన్నారు.లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్,మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య,తూటి వెంకటేశం, గ్రామస్తులు మాజీ సర్పంచ్ భూక్య సరిత, బుక్య రామ్,మోతిలాల్,బద్రు,మీట్య,భాస్కర్, సుగుణ, బాబు,సుశీల,మంజుల తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి మాలదారులకు నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం

**- చింతకింది లింగమ్మ-రమేష్ గౌడ్ దంపతులు**





చౌటుప్పల్,నవంబర్13(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గలశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్నప్రసాద కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు అన్నప్రసాద కార్యక్రమము నిర్వహించారు.4వ రోజైన గురువారం అన్నప్రసాద కార్యక్రమాన్ని చింతకింది లింగమ్మ-రమేష్ గౌడ్ దంపతులు మరియు వారి కుమారుడు చింతకింది గణేష్ గౌడ్,సోదరి సాయి ప్రసన్న వివాహం సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమము నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నప్రసాదం చేయడం వారి పూర్వ జన్మ సుప్రూతం అని,వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని అయురాఆరోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్, స్వాములు మార్గం శేఖర్ యాదవ్,అందొజు సన్నిధ్ చారి,పోల్దాస్ రాజు,చెరుకు రాము గౌడ్,దాసరి మురళిస్వామి,చెవగొని గణేష్ గౌడ్,బందరపు శివ గౌడ్,చెరుకు చైతన్య,తోర్పునూరి సాయి, సాయిలు గౌడ్ మరియు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి,ఆలయం కమిటి సభ్యులు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రాజకీయ నాయకులు,పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సమస్యలు పరిష్కరించాలి

**- పద్మశాలి చేనేత కార్మికులు నారాయణపురం**



సంస్థాన్ నారాయణపురం,నవంబర్13,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం చేనేత పరిశ్రమలు అభివృద్ధి చేయాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కర్నాటి మారయ్య ప్రభుత్వాన్ని కోరారు.సంస్థాన్ నారాయణపురం తహసీల్దార్ కు వినతిపత్రం గురువారం అందజేశారు.ఈ సందర్భంగా కర్నాటి మారయ్య మాట్లాడుతూ,చేనేత కార్మికులకు రూ ఒక లక్ష లోపు బ్యాంకు రుణాలను మాఫీ చేస్తామని 14 నెలల క్రితం ప్రకటించి ప్రభుత్వం ఇప్పటికీ మాఫీ చేయలేదని తెలిపారు.చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకంలో మగ్గం వేసే వారికి ఏడాదికి రూ.18000, అనుబంధ కార్మికుడికి రూ.6000 చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ప్రకటించి ఇప్పటికీ ఆ పథకాన్ని తెలిపారు.నేతన్నకు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు.చేనేత సహకార సంఘాలు అప్పుల్లో కూరుకపోయినందున సంఘాల అప్పులన్నీ మాఫీ చేయాలని నూతనంగా క్యాష్ క్రెడిట్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.చేనేత సహకార సంఘాలకు 2018 లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా వాయిదా వేస్తూ వస్తున్నారని తెలిపారు.సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గాలకు బాధ్యతలు అప్పగించాలని కోరారు.వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పించే చేనేత పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు.చేనేత పై జిఎస్టిని పూర్తిగా ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో చేనేత కార్మికులు పగిడిమర్రి విష్ణు,గంజి వేణు,పొట్టబత్తిని రాజు,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,తదితరులు, పాల్గొన్నారు.

## పేదల కోసం సిపిఐ భూ పోరాటం కొనసాగుతుంది -చెక్క వెంకటేష్



ఆలేరు నవంబర్ 13 (నిజం చెపుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో కొలనుపాక భూ పోరాట సభ్యుల సమావేశం సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా సర్వే నంబర్ 8లో ఉన్న ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు ఇంటి స్థలాలుగా కేటాయించాలంటూ అనేకసార్లు భూ పోరాటాలు జరిపినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నాయకులు విమర్శించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఇంటి స్థలాలు పేదలకు కేటాయించేంతవరకు సిపిఐ పక్షాన పేదల కోసం నిరంతర పోరాటాలు కొనసాగుతాయని అన్నారు.సభ్యులకు ధైర్యం నింపుతూ,ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య,కొలనుపాక గ్రామ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి,పోతు ప్రవీణ్,మోతే భవాని,సంపత్,యాదమ్మ,సుశీల,లక్ష్మి,ఉప్పలమ్మ,సరిత తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలి

**- పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి**

**- ధర్మ పోరాట దీక్షను ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ**

వలిగొండ నంబర్ 13 (నిజం చెపుతాం)బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో గురువారం బీసీ సంఘం జిల్లా నాయకుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షను చేపట్టారు. ఈ దీక్షా శిబిరానికి అఖిలపక్ష పార్టీలు, వివిధ కుల సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ, ఉద్యోగ భద్రతకు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్, మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, టియుజేఏసీ రాష్ట్ర నాయకులు గాజుల యాదగిరి, డి.ఎస్.పి జిల్లా నాయకులు రాకేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్, గంధమల్ల శ్రీనివాస్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధ్యక్షతన రైస్ మిల్లర్లతో సమావేశం

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 13: భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగేందుకు మిల్లర్లు తక్షణమే బ్యాంకు హామీలు (బ్యాంకు గారంటీస్) సమర్పించాలని సూచించారు. ధాన్యం రవాణా, ఎండబెట్టడం, తూకం ప్రక్రియల్లో ఎటువంటి ఆటంకం రాకుండా మిల్ పాయింట్ల వద్ద తగిన కార్మికులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లర్లు సమయానికి అన్‌లోడింగ్ చేసి కొనుగోలు కార్యకలాపాలు వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. సమావేశంలో సివిల్ సప్లైస్ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, జిల్లా మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**- మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య**



తొర్రూరు నవంబర్ 12(నిజం చెప్పుతాం)ప్రతి విద్యార్థి తరగతి స్థాయి నుంచే సైన్స్ పట్ల అవగాహన కలిగి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలనికోవాలని తొర్రుర్ మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు. జనవిజ్ఞాన వేదిక తొర్రుర్ మండల కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ అధ్యక్షతన మరియు జన విజ్ఞాన వేదిక తొరూర్ మండల శాఖ గౌరవాధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు రాయిపల్లి యాకయ్య సమన్వయంతో చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడపత్రికను స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ తొర్రూర్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా లక్ష్మీ నారాయణ ,కంటాయపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తండ ప్రభాకర్ ,నాంచారిమదూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలుపుల వీరన్న తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జల్లా లక్ష్మీనారాయణ ,తాండ ప్రభాకర్ ,కొలుపుల వీరన్న సంయుక్తంగా మాట్లాడుతూ విద్యార్థులలో పరిశీలన, ప్రశ్న, అధ్యయనం, హేతుబద్ధ ఆలోచనలు, వివేచన విచక్షణ శక్తి,పరిశోధన శక్తి,మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చెకుముకి పరీక్ష నిర్వహిస్తున్నారన్నారు ప్రతి పాఠశాలలో విద్యార్థులందరికీ జనవిజ్ఞాన వేదిక ద్వారా వెలువడేటువంటి చెకుముకి పత్రికను చదివి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. లి8,9,10 వ తరగతి విద్యార్థులకు చెకుముకి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ పరీక్షలో ఆయా తరగతిలోని విద్యార్థులందరూ పాల్గొనేటట్లుగా ప్రోత్సహించాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. తొర్రూరు మండల అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రజల కోసం సైన్స్ ప్రగతి కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్ విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించడానికి విశేషంగా కృషి చేస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య గారు చెప్పినట్లుగా పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో సైన్సు పై అవగాహన పెంపొందించడానికి పత్రికను అన్ని పాఠశాలలో విద్యార్థుల చేత చదివించడానికి మా సభ్యులందరికీ సహకారంతో ముందుకు పోతామని అన్నారు ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ చెకుముకి పరీక్ష పాఠశాల స్థాయిలో నవంబర్ 7 న మండల స్థాయిలో నవంబర్ 21 న జిల్లాస్థాయిలో నవంబర్ 28 రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12,13,14 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో జె వివి ప్రధాన కార్యదర్శి కోటగిరి కుమార్ కోశాధికారి ఎద్దు వెంకన్న, చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం జె వి వి బాధ్యులు చంద్రమౌళి,ఎర్ర పూర్ణచందర్,దుబ్బాక శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల రమేష్,సూరం ఉపేందర్ రెడ్డి,ఆనంతరెడ్డి,కొమ్మనబోయిన వెంకన్న,విజయ్,గుర్రం సుమన్,పండరీ, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ముంచాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 13: భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే జీఎస్సార్ పండిన ధాన్యం విషయం లో మాట్లాడుతూ దొడ్డిదారిన రైతులను ముంచాలనే ఆలోచన మానుకోవాలని, రైతును ముంచే పరిస్థితి చేస్తే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌర సరఫరాల శాఖ, సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డిఆర్డీఓ, రవాణా తదితర శాఖలతో వానాకాలం ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు జరిగిన వెంటనే రైతులకు ట్రక్ షీట్ ఇవ్వాలని, ధాన్యం విక్రయయించిన తరువాత రైతుకు ఎలాంటి సంబంధం లేదని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలదే బాధ్యతని తెలిపారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం రవాణాలో ఇబ్బందులకు గురిచేస్తే లైసెన్సు లు రద్దు చేస్తామని తెలిపారు. పోలీస్, రవాణా అధికారులు లారీలు తనిఖీ చేయాలని ఆదేశించారు. లారీలు సకాలంలో రాక రైతులు ట్రాక్టర్లు ద్వారా రవాణా చేస్తున్నారని, ట్రాన్స్ పోర్టర్లు రైతులకు డబ్బులు ఇవ్వక ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు రైతులు పక్షాన ఉండాలని వ్యాపార దృష్టితో కాకుండా రైతుల పక్షాన ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తు ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు వల్ల వర్షాలు వస్తే ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపు చేసేందుకు ట్యాబ్ ఎంట్రీలు సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం ట్రాన్స్పోర్ట్ సమస్య వచ్చిందని ఈ సంవత్సరం అలాంటి సమస్య రాకుండా 5 మంది కాంట్రాక్టర్లతో పోలీస్, రవాణాశాఖ అధికారులు సమావేశం నిర్వహించాలని సూచించారు. రవాణాకు ఇబ్బంది పెడితే లైసెన్సు రద్దు చేయాలని ఆదేశించారు. టెండర్ సమయంలో ఎక్కువ వాహనాలు పెడుతున్నారని రవాణాకు వచ్చేసరికి తక్కువ వాహనాలు ఇస్తున్నారని తెలిపారు. మండల స్థాయిలో పోలీస్, వ్యవసాయ, రెవిన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. వరి కోత యంత్రాలు 18 నుండి 26 ఆర్పిఎంతో వరి కోయడం వల్ల తాలు తక్కువ వచ్చే అవకాశం ఉందని వరికోత వాహనదారులకు మండల స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కొనుగోలు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులను వ్యవసాయ రెవిన్యూ పోలీస్ అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు ఇన్చార్జిలు రవాణాలో ఎన్ని క్వింటాలు ధాన్యం పంపిస్తున్నాం అన్నది వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, ఆర్టిఓ సంధాని, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు, డిఆర్డీఓ బాల కృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, డిఎస్పీ సంపత్ రావు, సింగిల్ విండో చైర్మన్లు, కొనుగోలు కేంద్రాల సీఈఓలు, ఏపీఎంలు, డిపిఎంలు, రైస్ మిల్లర్లు సంగం అధ్యక్షులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో తొలిసారిగా బయ్యారం మండలంలో రైతులకు కార్డు ద్వారా ఎరువుల పంపిణీ..

**-యూరియా పంపిణికి పోలీస్ పహారా లేదు.**

**-ఎరువుల కోసం సొసైటీల వద్ద చెప్పుల క్యూ లైనులు ఉండవు.**

**-రైతులకు ఎరువుల కార్డుల పంపిణిలో వ్యవసాయ అధికారి రాజు ఆనందభాష్పాలు.**

బయ్యారం:నవంబర్.13.(నిజం చెపుతాం)మండలంలో ఖరీఫ్ పంట కాలంలో ఆర్ఓఎఫ్ఆర్,పట్టా భూములు,అసైన్డ్ భూములున్న,పోడు సాగు రైతులు యూరియా కోసం ప్రమాదాలకు గురై రైతులు మరణించిన సందర్భాలు,క్యూ లైనులో నిలబడి,అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఎలాగైనా రైతులకు ఎరువుల ఇబ్బంది లేకుండా సమగ్ర ఎరువుల విత్తనాల పంపిణీ జరిగే విధంగా రాష్ట్రంలోని బయ్యారం మండలాన్ని ఒక రోల్ మోడల్ గా రూపకల్పన చేయాలనే పట్టుదలతో స్వయంకృషితో రైతులకు ఎరువుల పంపిణి కోసం రైతు కార్డు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో రైతు సహకార సంఘ సబ్ సెంటరులో రైతులకు సమగ్ర ఎరువుల, విత్తనాల యాజమాన్య కార్డులను రైతులకు ఏఓ రాజు,ఏఈఓ నాగరాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల కార్డు పంపిణి ద్వారా సోసైటీల వద్ద రైతుల చెప్పుల క్యూ లైనులు,పోలీస్ పహారాలు, అధికారుల పైరవీలు,ఎరువులు పక్కదారి పట్టకుండా కట్టడి చేయవచ్చని తెలిపారు.అనుకున్న సమయంలో రైతులకు విత్తనాలు, ఎరువులు అందుతాయానీ తెలిపారు.అదేవిధంగా జిల్లా వ్యవసాయ అధికారులతో,జిల్లా కలెక్టర్ తో తన ఎరువుల పంపిణి కార్డు రూపకల్పన ఆలోచనలను వారితో పంచుకొని వివరించినట్లు తెలిపారు.తన రూపకల్పన చేసిన కార్డు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తే రైతులు క్యూలైన్లో నిలబడే అవసరం లేదని, అధికారులు ఆందోళన లేకుండా ప్రతి రైతు నీచ్చంతగా రైతు కార్డు ద్వారా తనకు కావలసిన విత్తనాలు నమోదు,ఎరువులు విడతల వారీగా నమోదు ప్రక్రియ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.ఈ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఏవో రాజు తన ఆనందభాష్పాలతో మండలంలో యూరియా కోసం రైతుల పడిన బాధలను, ఆవేదనలను రైతులతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఇఓలు తేజస్విని,ఫయాజు,అఖిల్,తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బిల్లు కోసం జాతీయ స్థాయిలో ఉద్యమాలు నిర్వహించాలి

**- పార్లమెంట్ బిల్ ఆమోదానికి రాజకీయ పార్టీలు చొరవ తీసుకోవాలి**
**- టీజేఏసీమహబూబాబాద్ జిల్లా చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణ**



గూడూరు ప్రతినిధి నవంబర్ 13 నిజం చెబుతాం గూడూరు: బీసీలకు రాజ్యాధికారం, జనాభాకు అనుగుణంగా చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలంటే పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదం ద్వారానే సాధ్యమని దానికోసం జాతీయ స్థాయి ఉద్యమాన్ని నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) మహబూబాద్ జిల్లా చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గూడూరు మండల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం బీసీ ధర్మ పోరాట దీక్షను నిర్వహించారు. ఈ దీక్షలను డాక్టర్ డోలి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో అత్యధిక ఓటర్లు బీసీ కులాల వారే అనే విషయం పాలకవర్గ ప్రభుత్వాలకు తెలుసని, కానీ వారికి రాజ్యాధికారం ఇవ్వడానికి మాత్రం అంగీకరించడం లేదన్నారు. బీసీ కుల గణన విషయంలో ప్రజలను మభ్యపెడుతూ తప్పుదోవ పట్టించి వారిని మరిపించి మురిపించే ప్రయత్నం చేయడం తప్పా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు బీసీ కులగణాన కలగానే మిగిలిపోయిందని చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపునిచ్చిన బీసీ కులాలకు రాజ్యాధికారం కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మనదేశంలో 1931లో తొలిసారిగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైందని, ఆ సమయంలో మన దేశానికి అన్ని ఆధారాలు లేవన్నారుకార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర , జిల్లా నాయకులు ముంజాల రాజేందర్, పెద్దకాసు కుమారస్వామి, వేముల వెంకన్న, జెగ్రిపోతుల వెంకన్న, పింద్రాల రాందాసు, పుట్ట ఐలయ్య, పొడిశెట్టి సురేష్ ,సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య, టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్, బీసీ జేఏసీ మండల చైర్మన్ చీర బిక్షపతి, కన్వీనర్ కట్ల విష్ణు, టీయూడబ్ల్యూజే( ఐజేయు) మండల అధ్యక్షులు గుగ్రపు యకాం బ్రం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల సత్యనారాయణ, బీసీ జేఏసీ నాయకులు చిలుపూరి వెంకన్న, సమ్మెట సుధాకర్, మాదాసు రమేష్, నూకల ఉపేందర్, నూకల సురేందర్, బుడిగే సతీష్ ,చిట్టె వెంకటేశ్వర్లు, గుండెబోయిన మల్లేష్, రాసమల్ల వెంకటేశ్వర్లు, తండా శ్రీహరి, ఎలమందల ఉప్పలయ్య, సంపంగి రామచందర్ , ధోని యాదగిరి, సమ్మెట కొమ్మాలు ,మంగ చేరాలు, కోరే కొమరయ్య ,మండల కొమురయ్య ,మండల ఉపేందర్, ముంజాల సంజీవ ,తంగళ్ళపల్లి కృష్ణ ,వంగపండ్ల మల్లేష్, పాపని శ్రీనివాస్, పొన్నోజు నవీన్, రాస మల్ల రాములు ,రాసమల్ల యాకయ్య, పగిడిపాల మల్లయ్య, ముంజాల సదానందం ,భీమగాని యాదగిరి ,గడ్డల శ్రీనివాస్, అగల్ దివిటి బాలరాజు..తదితరులు పాల్గొనగా గోపా జిల్లా కోశాధికారి కంకటి ముక్తేశ్వర్ నిమ్మరసం అందజేసి దీక్షను విరమింప చేశారు.

# భూక్యా భావ్ సింగ్‌కు విప్లవ జోహార్లు...

**-సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ.**



బయ్యారం:నవంబర్.13.(నిజం చెపుతాం)బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామ శివారు చోక్లా తండా కు చెందిన సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ సభ్యులు భావ్ సింగ్ అనారోగ్యంతో బుధవారం రాత్రి మరణించారు.విషయం తెలుసుకున్న సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు స్థానిక కార్యకర్తలతో కలిసి భావ్ సింగ్ మృతదేహంపై ఎర్ర జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గౌని ఐలయ్య మాట్లాడుతూ భావ్ సింగ్ నాలుగు దశాబ్దాలకు పైగా ఎంఎల్ పార్టీ సభ్యుడిగా వున్నాడని,అనేక ఆటుపోట్ల మధ్య ప్రజా ఉద్యమాలలో కొనసాగాడని అన్నారు.ఈ ప్రాంతంలో భూస్వామ్య,పెత్తందార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో భాగస్వామి అయ్యాడని అన్నారు.న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కూలీ రేట్ల పెరుగుదల,పాలేర్ల వేతనాల పెరుగుదలకై జరిగిన పోరాటాలలో ముందు వరుసలో వున్నాడని అన్నారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చివరిదాకా పార్టీతో కొనసాగాడని అన్నారు.భావ్ సింగ్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు రామచంద్రపు మురళి,గ్రామ నాయకులు వల్లాల బిక్షం,దిడ్డి చంద్రయ్య,లాకావత్ హరిసింగ్,బాదావత్ శివ,భూక్యా నరేష్,సపావత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ



బయ్యారం:నవంబర్.13.(నిజం చెపుతాం)భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వర్ధంతి సభను ఈ నెల 19 తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానం కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని బయ్యారం కేంద్రం సిపిఐ(ఎంఎల్ ) న్యూడెమోక్రసీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఊకే పద్మ పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ తుడుం వీరభద్రంలు మాట్లాడుతూ సిపిఎం పూర్తిగా రిజెనిస్టులుగా మారడంతో తను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 1969 లో ప్రతిఘటన పోరాట పంథాను ఎంచుకున్నాడు.పీడిత ప్రజల విముక్తి కోసం,పీడీ వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా ఆదివాసి,గిరిజన, పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడన్నారు.సభలో పార్టీ కేంద్ర రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారు.అనంతరం అరుణోదయ కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# పిఎం సూర్యఘర్-ముఫ్త్ బిజిలీ యోజన మోడల్ సోలార్ విలేజ్ స్కీమ్ పై అవగాహన సదస్సు..

బయ్యారం:నవంబర్.13.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయములో పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన,మోడల్ సోలార్ విలేజ్ స్కీం పై ప్రత్యేక ప్రచార అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశంలో రాజేందర్,డిస్టిక్ మేనేజరు,నవీన్ కుమార్ యాదవ్,ఫీల్డ్ ఆఫీసర్,సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అధికారులు గ్రామ ప్రజలకు ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలు,లబ్ధి పొందే విధానాలు వివరించారు.ప్రజలు అడిగిన సందేహాలు నివృత్తి చేశారు.గ్రామ ప్రజల్లో సౌరశక్తి వినియోగంపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో 5000 గ్రామ జనాభా కలిగిన 22 గ్రామాలను కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ మోడల్ సోలార్ విలేజ్ స్కీమ్ లో పోటీకి ఎంపిక చేశారన్నారు.మోడల్ సోలార్ విలేజ్ స్కీంలో ఉన్న గ్రామాలలో ఏర్పాటు చేయబడిన పునరుత్పాదక శక్తి సామర్థ్యం అంచనా వేస్తారు.ఆ గ్రామాలలో అత్యధిక సోలార్ సామర్థ్యం ఉన్న గ్రామాన్ని ఆ జిల్లాకు మోడల్ సోలార్ గ్రామంగా ఎంపిక చేస్తారు.తద్వారా ఆ గ్రామానికి ఒక కోటి రూపాయలు సెంట్రల్ ఫైనాన్సియల్ అసిస్టెన్స్ ద్వారా అందించబడుతుందనీ వారు తెలిపారు.




## హెల్మెట్, వందేమాతరం పై అవగాహన

కాకినాడ, నవంబరు 13 (నిజం ప్రతినిధి):హెల్మెట్ వాడకం, వందేమాతర గేయం ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీని కాకినాడ ట్రాఫిక్ పోలీసులు గురువారం నిర్వహించారు. కాకినాడ జగన్నాధపురంలోని ఏఎస్డి ప్రభుత్వ మహిళా కళాశాల కాలేజీ విద్యార్థినులతో కలిసి గురువారం ఈ ర్యాలీని చేపట్టారు.బాలాజీ చెరువు సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ రోడ్, జగన్నాధపురం పాత బ్రిడ్జి, చర్చి స్క్వేర్ సెంటర్ మీదుగా కాలేజీ వరకు సాగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ వాడకం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా వ్యక్తిగత భద్రతకు ఎంతో అవసరమని తెలిపారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రత తగ్గుతుందని, ప్రాణాలు రక్షించుకోవచ్చని చెప్పారు. బైక్‌లపై ట్రిపుల్ రైడింగ్, స్టంట్స్ చేయరాదని సూచించారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

# జాగృతి జనం బాటను జయప్రదం చేయండి





**- తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 13 (నిజం చెపుతాం)**

ఈ నెల 23,24 వ తేదీన వనపర్తి జిల్లా లో జనం బాట ద్వారా కల్వకుంట్ల కవిత అక్క గారు రాబోతున్నారని, ఇట్టి పర్యటన ను విజయవంతం చేయాలనీ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ వనపర్తి జిల్లా కేంద్రం లో నిర్వహించిన పత్రిక సమావేశం లో కోరారు ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ గారు మాట్లాడుతూ ఈ రాష్ట్రం లో పాలనా గాలికి వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఎన్నికలే ఇంపార్టెంట్ అన్నట్టుగా జూబ్లీహిల్స్ కే పరిమితం అయ్యిందని, ప్రతిపక్షం కూడా అదే తంతు కొనసాగిస్తుంటే జాగృతి సంస్థ ఒక్కటే కవిత అక్క నాయకత్వం లో ప్రతి పక్ష పాత్ర పోషిస్తున్నారని అన్నారు, జాగృతి కి రాజకీయ ప్రాతినిధ్యం లేకపోయినా ప్రజా ప్రతినిధ్యం వహిస్తున్న సంస్థ జాగృతి అని అన్నారు. నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గావినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కవిత అక్క జిల్లాల్లో ఉన్న అనేక సమస్యలను అడ్రెస్స్ చేస్తారని, ప్రాజెక్ట్స్ సందర్శించి ప్రజా సమస్యల సాధన దిశగా కవిత అక్క పర్యటన ఉంటుంది అని అన్నారు ఈ సమావేశం లో జాగృతి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు వెంకట రమణ మూర్తి, జాగృతి సీనియర్ నాయకులు సురేందర్, పుల్లూరి శ్రీనివాస్ జాగృతి సీనియర్ నాయకులు పూర్ణ చందర్, అశోక్, జన్ను సంతోష్ కుమార్, కేశపాలా స్వామి, అరవింద్, దాసరి విజయ్ ,శాగంటి మనోహర్, పవన్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తెలిసి ఉండాలి..

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వి.రజిని**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 13 (నిజం చెపుతాం)నవంబర్ 14 రోజు నిర్వహించుకునే జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు వనపర్తి జిల్లా మణిగిల్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు. 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాల బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం కింద శిక్షలు అమలు అవుతాయని తెలియజేశారు. అదేవిధంగా బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, డ్రగ్ అబ్యూస్ మరియు సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కల్పించారు. మరియు ఉచిత న్యాయ సలహాల కొరకు ఎన్ ఎ ఎల్ ఎస్ ఏ 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమాలలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనపర్తి నియోజకవర్గ టిడిపి మండల కమిటీల ప్రమాణ స్వీకారం

**- యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో బలభద్రపురం ఏం ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహణ**

బిక్కవోలు, నవంబర్ 13(నిజం చెపుతాం న్యూస్) తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మండల కమిటీలు,గ్రామ కమిటీలు,యూనిట్, క్లస్టర్,బూత్ కమిటీల సామూహిక ప్రమాణ స్వీకార కార్యక్రమం బిక్కవోలు మండలం బలభద్రపురం ఏం ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో బుధవారం నాడు వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి,నియోజకవర్గ పరిశీలకులు ఆకుల రామకృష్ణ,యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో పదవులు పొందిన నాయకులందరితో సామూహికంగా ప్రమాణస్వీకారం టిడిపి సీనియర్ నేత రాజమండ్రి ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలతో వేగంగా ముందుకు సాగుతోంది.ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పలు పథకాలను అమలు చేస్తోంది. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీలో చేరినా,ఆయన కుమారుడు మనోజ్ పార్టీ పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తూ క్యాడర్‌కి అండగా నిలబడటం ప్రశంసనీయంఅన్నారు.మనోజ్ రెడ్డికి పార్టీ కార్యకర్తలు సంపూర్ణ సహకారం అందించాలని కోరుతున్నని తెలిపారు.యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి మాట్లాడుతూ పదవులు పొందిన టిడిపి నాయకులందరికీ హృదయపూర్వక అభినందనలు,మా కుటుంబం ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుంది.పార్టీ కార్యక్రమాలకు పిలుపు రాకపోయినా, సోషల్మీడియా సందేశాలనే అధికారిక పిలుపుగా భావించి చురుకుగా పాల్గొనాలి. ఇది మన అందరి పార్టీ, మన బలం అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సిరసపల్లి నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవిందు,ఏఎంసి చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి,నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు,ఆత్మ కమిటీ సభ్యులు, సొసైటీ సభ్యులు,నీటి సంఘ ప్రతినిధులు, అనపర్తి నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఈ నెల 15న అనపర్తి లో క్యాడర్ కోసం ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 13..నిజం చెపుతాం న్యూస్.. నియోజకవర్గ పరిధిలో అనపర్తి మండలం నాయకుల, కార్యకర్తల సౌలభ్యం కోసం ఈనెల 15న క్యాడర్ కోసం ఎమ్మెల్యే నల్లమిల్లి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. క్యాడర్ తో మమేకమై, వారి సమస్యలను పరిష్కారం చేసేందుకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేపట్టిన కార్యక్రమమే "క్యాడర్ కోసం నల్లమిల్లి".అని పేర్కొన్నారు. నవంబర్ 15న (శనివారం) అనపర్తి మండలం నాయకులు కార్యకర్తల కొరకు అనపర్తి ఎంపీడిఓ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటల నుండి క్యాడర్ కోసం ఎమ్మెల్యే నల్లమిల్లి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనపర్తి మండల పరిధిలో చెందిన అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మండల వ్యవసాయ శాఖ ఆఫీస్ వద్ద పడిగాపులు

**- రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి**



కేశంపేట నవంబర్ 13 (నిజం చెపుతాం) కేశంపేట్ మండల పరిధిలో వ్యవసాయ శాఖ ఆఫీస్ వద్ద 11:30 ఇంకా సిబ్బంది రాకపోవడం విడ్డురం,వర్షాలకు పంటలు నష్టపోవడం జరిగింది దాని గురించి తెలుసుకోవడానికి వెళ్లిన భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి వ్యవసాయ ఆఫీస్ దగ్గరికి వెళ్లడంతో అక్కడ ఆఫీస్ ఇంకా తెరవకపోవడంతో వ్యవసాయ అధికారికి ఫోన్ చేయగా సరియైన సమాధానం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఉదయం 10 గంటలనుండి అక్కడే వెయిట్ చేస్తున్నానని చెప్పారు, వారు మాట్లాడే వ్యవహార శైలి కూడా సరిగా లేదని మాట్లాడే తీరును కూడా మార్చుకోవాలని హితావు పలికారు. ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తున్న అనే సమాచారం తెలుసుకొని మండలంలోని ఎంత మంది రైతులు పంట నష్టం జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ అధికారులు సమయపాలనపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు అందుబాటులో సరైన సమయంలో కార్యాచరణలో అందించాలని ఉన్నతాధికారులను కోరారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం ఖాయం

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరాని రాజ్ కుమార్**



సోమాజిగూడ, నవంబర్ 13(నిజం చెప్తాం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయం అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరాని రాజ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిపోయిందని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రెహమత్ నగర్, బోరబండ, ఎర్రగడ్డ, షేక్ పెట్ వంటి తదితర ప్రాంతాలలో డ్రైనేజీ నుంచి మురుగునీరు పొంగి పొర్లుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతుల రుణమాఫీ, నిరుద్యోగ యువతకు ఉపాధి తదితర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని తెలిపారు. ఆ అభివృద్ధి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపుకు కారణం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉండే సీనియర్ నాయకుడు నవీన్ యాదవ్ ఎవరికి ఆపద వచ్చిన ఆదుకోనలో ముందుంటాడని అన్నారు. కరోనా సమయంలో ఆయన పేద ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివ్వని అన్నారు.

# ప్రజలకు వరంలా సీఎం ఆర్ ఫ్ చెక్కులు

**- హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషకిరణాలు**





పాలేరు, కూసుమంచి. నవంబర్ 13 ( నిజం చెపుతాం న్యూస్ ) పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం పాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూసుమంచి నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతులు మీదుగా కూసుమంచి మండల పరిధిలోని 90 మంది లబ్ధిదారులకు సుమారుగా 37లక్షల 97వేల,500/రూపాయల విలువచేసే చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలు కమ్ముకున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా నిలిచిందని భావోద్వేగంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, సి డి సి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ లు , ఎంపీటీసీలు,జెడ్పిటిసిలు సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు అభిమానులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కళా ఉత్సవ్ రాష్ట్రస్థాయి విజేతలను అభినందించిన జిల్లాకలెక్టర్ జితీష్ వి పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 6, 7 తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి హాజరైన 26 మంది విద్యార్థుల బృందంలో 8 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఎనిమిది మంది విజేతల బృందం ఈ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలసి రాష్ట్రస్థాయి పోటీల విశేషాలను వివరించింది. వీరిలో వి. అన్షిత విజువల్ ఆర్ట్స్ (2డీ) విభాగంలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించి, పూణేలో జరగనున్న జాతీయస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో జిల్లా తరపున పాల్గొనబోతున్నందుకు కలెక్టర్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.


రాష్ట్రస్థాయి బహుమతులు పొందిన విద్యార్థుల వివరాలు:

1. వి. అన్షిత %-% విజువల్ ఆర్ట్స్ (2డీ) %-% ప్రథమ బహుమతి
2. ఎం. ధవళ %-% శాస్త్రీయ నృత్యం %-% ద్వితీయ బహుమతి
3. సేవిత శ్రీ వైష్ణవి %-% గాత్ర సంగీతం %-% ద్వితీయ బహుమతి
4. జి. అభినవ్ భవన్ %-% వాద్య సంగీతం %-% ద్వితీయ బహుమతి
5. డి. భావన %-% వాద్య సంగీతం %-% తృతీయ బహుమతి
6. పి. శ్రీ వైష్ణవి, బి. మీనామృత %-% విజువల్ ఆర్ట్స్ (3డీ (గ్రూప్) %-% ప్రోత్సాహక బహుమతి
7. బి. సుగంధీని %-% విజువల్ ఆర్ట్స్ (3డీ) %-% ప్రోత్సాహక బహుమతి

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజశేఖర్, ఎస్.కె. సైదులు, ఎన్. సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# పోడు సాగు గిరిజనులకు న్యాయం చేస్తాం

**-పట్టా వచ్చిన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇల్లు కట్టాలి..**
**- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**



చర్ల నవంబర్ 13 (నిజం చెపుతాం) మండలంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్ల మండలంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు గురువారం విస్తృత పర్యటన చేశారు పోడు భూముల సమస్యలు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి స్థలాలపై అధికారులతో మాట్లాడారు పోడు సాగులో ఉన్న గిరిజనులకు న్యాయం జరిగేలా చూస్తానని ఈ సమస్యను ఒక కొలిక్కి తీసుకువచ్చేందుకు చూస్తానని హామీ ఇచ్చారు పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు జెసిబి లతో తవ్వకాలు జరుపుతుండగా అక్కడికి వెళ్లి ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి జెసిబి లను అక్కడనుండి మళ్ళించారు బిఎస్ రామయ్య నగర్ లో ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి ఇన్చార్జి రేంజర్ కృష్ణతో మాట్లాడారు వెంటనేసమస్యను పరిష్కరించారు. అడ్డంకులు పెట్టవద్దని అధికారులకు తెలియజేశారు ఇందిరమ్మ పట్టా వచ్చిన ప్రతి లబ్ధిదారి ఇల్లు కట్టుకోవాలని పేదవాడికి ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు ప్రతి పేదవాడు ఇల్లు కట్టుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తా ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎం ఎం శ్రీనివాస్. ఎంపీడీవో ఈ దయ్య. సీఐ రాజ వర్మ.ఎంపీఓ హాజరత్ వలి. ఉపాధి హామీ సాంబశివరావు. కాంగ్రెస్ ఇందిరమ్మ లబ్ధిదారులు పోడు రైతులు పాల్గొన్నారు నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ లబ్ధిదారులు పోడు రైతులు పాల్గొన్నారు

# వృద్ధురాలికి నిత్య అవసర సరుకులు అందజేత



ఇ-

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు నవంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో సేవా కార్యక్రమాలలో భాగంగా సఖి మహిళా మండలి సోదరీమణులు మరొక గొప్ప సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో వృద్ధురాలు యేసు మణి కష్టాలలో ఉన్న విషయాన్ని గుర్తించిన సఖి మహిళా మండలి సోదరీమణులు, ఆమెకు బియ్యము, కూరగాయలు, నిత్యవసర వస్తువులు అందజేశారు.నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేముల స్వరూప ఈ విషయాన్ని నేషనల్ కోఆర్డినేటర్ జన్నా స్వర్ణలతకు తెలియజేయగా, వెంటనే స్పందించిన సఖి సోదరీమణులు వృద్ధాప్యంతో బాధపడుతున్న యేసు మణికి నెలకు సరిపడా బియ్యము, నిత్యవసర వస్తువులు, కూరగాయలు, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందించారు.ఈ సేవా కార్యక్రమం సఖి మహిళా మండలి సోదరీమణుల ఉదారతను చాటిందని స్థానికులు అభినందించారు. పేద కుటుంబాలను ఆదుకోవడంలో సఖి మహిళా మండలి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ జన్నా స్వర్ణలత, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గైని లక్ష్మీబాయి, నేషనల్ జాయింట్ సెక్రటరీ వేముల స్వరూప, నేషనల్ సెక్రటరీ పెంట్యాల దీప్తి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి విజయపతాకం ఎగురవేయాలి

**- ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎం. రమేశ్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు నవంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సింగరేణి కాలరీస్ విపిఎస్ అండ్ జిఎం అధ్వర్యంలో మణుగూరు ఏరియా పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఈ నెల 19, 20 తేదీలలో నిర్వహించిన కంపెనీ స్థాయి హాకీ టోర్నమెంట్ పోటీలు విజయవంతంగా ముగిశాయి.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎం. రమేశ్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు ప్రతిరోజు కష్టసాధ్యమైన విధులు నిర్వర్తిస్తున్నారని, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. జీవితంలో ప్రతి నిమిషం విలువైనదని, విధులు ముగిసిన అనంతరం సమయాన్ని వృథా చేయకుండా యోగా, ధ్యానం, క్రీడలకు కేటాయించటం ఆరోగ్యానికి, మనోశాంతికి ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు తమ ప్రతిభతో రాణించి కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి విజయపతాకాన్ని ఎగురవేయాలని ఆకాంక్షించారు. వివిధ ఏరియాల నుండి వచ్చిన సింగరేణి ఉద్యోగ క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించి, పోటీలను విజయవంతంగా నిర్వహించిన మణుగూరు ఏరియా నిర్వాహణ కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.సుహృద్భావ వాతావరణంలో ఎంతో ఉత్సాహభరితంగా సాగిన ఈ పోటీలలో ఆరి%-%3 భూపాలపల్లి జట్టు విజేతగా నిలవగా, ఆర్జి%-%1 మరియు ఆర్జి%-%2 జట్లు రన్నరప్‌గా నిలిచాయి. విజేత జట్లకు, అత్యుత్తమ ప్రదర్శన చేసిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ బహుమతి కార్యక్రమంలో ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎం. రమేశ్‌తో పాటు గుర్తింపు సంఘం నాయకుడు మేకల ఈశ్వర్, ఐఎన్టీయూసి ఉపాధ్యక్షుడు వి. కృష్ణం రాజు, విపిఎస్ అండ్ జిఎ ఉపాధ్యక్షుడు బి. శ్రీనివాస చారి, పర్సనల్ మేనేజర్ తిరుపతి, సీనియర్ పిఒ సింగు శ్రీనివాస్, క్రీడా పర్యవేక్షకుడు పాసినేట్, అసిస్టెంట్ క్రీడా పర్యవేక్షకులు జాన్ వెస్లీ, అశోక్, శ్రీనివాస్, రమేశ్, సమన్వయకర్త సిహెచ్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ విషయంలో రాజీ పడకూడదు




**- ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎం. రమేశ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, నవంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం వరల్డ్ క్వాలిటీ డే 2025 సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న నాణ్యతా అవగాహన కార్యక్రమాల భాగంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మణుగూరు ప్రాంతంలోని అన్ని గనులు, విభాగాలతో పాటు జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం "బొగ్గు నాణ్యత వారోత్సవాలు %-% 2025" ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎం. రమేశ్ నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ %-% సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఐఆర్ఎస్ నాయకత్వంలో సింగరేణి దక్షిణ భారతదేశంలో అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థగా 135 సంవత్సరాలుగా దేశంలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేస్తూ దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రస్తుత పోటీ మార్కెట్ పరిస్థితుల్లో ఇతర సంస్థలకు సమానంగా సింగరేణి కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఏ సంస్థ మనుగడ, పురోగతి ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు ఆ సంస్థ ఉత్పత్తి నాణ్యతపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు.ప్రస్తుతం మణుగూరు ప్రాంతంలోని పీకేఓసీ%-%4 గనిలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సర్ఫేస్ మైనర్ యంత్రం ద్వారా నాణ్యమైన బొగ్గు తీయడం జరుగుతోందని, ఈ విధానం ద్వారా తక్కువ మందం గల వివిధ గ్రేడ్‌ల బొగ్గును వేర్వేరుగా తీయడం వలన నాణ్యత కలుషితం కాకుండా ఉంచవచ్చని వివరించారు.సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఐఆర్ఎస్ మార్గదర్శకత్వంలో బొగ్గు నాణ్యత పరీక్షా ప్రయోగశాలలను జాతీయ ప్రమాణ గుర్తింపు మండలి (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్) ప్రమాణాలతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్షా నివేదికలు దేశవ్యాప్తంగా చెల్లుబాటు అయ్యే విధంగా మార్పులు చేశారు. నాణ్యతకు ఎల్లప్పుడూ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్న చైర్మన్ ఆదేశాల మేరకు ప్రతి సింగరేనీయుడు నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని రమేశ్ పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయడం మన కర్తవ్యమని, అప్పుడు మాత్రమే వారి విశ్వాసం పొందగలమని అన్నారు. నాణ్యమైన బొగ్గు సరఫరా ద్వారా తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి సాధ్యమై వినియోగదారులపై ఆర్థికభారం తగ్గి సంస్థకూ లాభం చేకూరుతుందని చెప్పారు."ఈ నాణ్యతా వారోత్సవాల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ నాణ్యత విషయంలో రాజీ పడకుండా క్వాలిటీ బొగ్గు ఉత్పత్తికి పునరంకితమవ్వాలి" అని సూచించారు. కార్యాలయ ఆవరణలో నాణ్యత ప్రమాణాలపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, జీఎం ఉపాధ్యక్షుడు బి. శ్రీనివాస చారి, ఎం. అనురాధ (డీజీఎం %-% ఎఫ్.ఏ), శివ ప్రసాద్ (డీజీఎం %-% సివిల్), దయాకర్ (డీజీఎం %-% సర్వే), నాగ రమేశ్ (నాణ్యత విభాగం), పర్సనల్ మేనేజర్ తిరుపతి, గుర్తింపు సంఘం ఏఐటియూసి నాయకుడు రామ్ నర్సయ్య, సిఎంఓఏఐ ప్రతినిధి పి. రమేశ్, ఏరియా భద్రతా అధికారి కే. శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, పిఏ టు జీఎం రామ్ బాబు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

**- జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా ఆదేశానుసారం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ అశ్వాపురం బీ నవంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా ఆరిఫా అండ్ రోషిని రీమా,వృద్ధాశ్రమంలో వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో వృద్ధులచే ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు. ఈకార్యక్రమంలో వృద్ధులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాల్యంలోకి వెళ్ళినంత సంతోషం కలిగినదని సంతోషాన్ని వ్యక్తం చేసినారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వృద్ధుల మధ్యన భేదాభిప్రాయాలు లేకుండా స్నేహ భావం కలుగుతుందని ఆశ్రమ నిర్వాహకురాలు షైనాజ్ బేగం అభిప్రాయాన్ని వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆరిఫా అండ్ రోషిని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగం.మెహరాజ్ లు పాల్గొన్నారు.



# బీసీల ధర్మ పోరాట దీక్ష

**- మణుగూరులో ఉత్సాహంగా నిర్వహణ**

మణుగూరు, నవంబర్ 13 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్‌లు చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బీసీల ధర్మ పోరాట దీక్షలు భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఈరోజు భగ్గుమన్నాయి. మణుగూరు ఎంపిడీవో కార్యాలయ సమీపంలో నిర్వహించిన ఈ దీక్షలో పినపాక నియోజకవర్గ బీసీ జేఏసీ, బీసీ సంక్షేమ సంఘాలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, విద్యార్థి బీసీ సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి.. నాయకులు మాట్లాడుతూ ు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం రాజ్యాంగబద్ధమైన హక్కు. ఈ దేశంలో సమాన హక్కులు సాధించాలంటే బీసీల వాటా తప్పనిసరిగా పెరగాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై వెంటనే చర్యలు తీసుకోవాలి. బీసీల ధర్మ పోరాటం ఆగదు ు సాధించే వరకు కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. ఈ దీక్షకు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, కుల సంఘ నాయకులు, సామాజిక సేవకులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. వేదికపై "జై బీసీ %-% జై జై బీసీ" నినాదాలు మార్మోగగా, బీసీ యువత ఉత్సాహంతో నినాదాలు చేశారు.దీక్ష విజయవంతంగా ముగిసేంత వరకు బీసీ సంఘాల నాయకులు బీసీ ఐక్యతను ప్రతిబింబిస్తూ సంకల్పబద్ధంగా పాల్గొన్నారు.బీసీల హక్కుల సాధనలో మణుగూరు మరో మైలురాయిగా నిలిచిన ఈ ధర్మ పోరాట దీక్ష సమాజ



చైతన్యానికి దారితీసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్ర సోమేశ్వర్ గౌడ్ మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం కోశాధికారి పెనుగొండ సాంబశివరావు, బీసీ సంక్షేమ సంఘం కోశాధికారి పద్దుల వీరబాబు.బీసీ సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు గుర్రం శ్రీనివాస్ మధు, పొదిల వీరభద్రం, బీసీ సంక్షేమ సంఘంమహిళా మండలి అధ్యక్షురాలు మా శెట్టి కవిత ప్రధాన కార్యదర్శి బింగి రమాదేవి కోశాధికారి శిరీష గౌరవాధ్యక్షురాలు జయమ్మ. విజయమ్మ, జాజుల శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్ యాదవ్, కోమరయ్య గౌడ్, కర్ర శ్రీనివాస్, మంగతా శ్రీను, చింతల సురేష్, కోనాపురం సతీష్, పొడిల వీరబాబు, కలవకుర్తి మల్లేశ్ గౌడ్, చిన్నా నరసింహా యాదవ్, బచ్చల వెంకటేశ్వర్లు, సునీల్ యాదవ్, రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని బీసీ సంఘాల జేఏసీ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు మాల మహానాడు నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ





**- 24వ పడి గురు స్వామి అర్చకులు బాలాజీ శర్మ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు నవంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో ప్రతిష్టించిన శ్రీ వైకుంఠ సీతారామా చంద్రస్వామి వారి దేవాలయం అర్చకులు బాలాజీ శర్మ నివాసంలో మాలదారులు, భక్తుల మధ్య కోలాహలంగా బుధవారం రాత్రి మహ పడిపూజ వైభవంగా నిర్వహించారు. అర్చకులు బాలాజీ శర్మ గురుస్వామి 24వ పడి సందర్భంగా మణికంఠుడికి మహా పడిపూజ అత్యంత వైభవపేతంగా జరిపించారు. ముందుగా మహాపడి పద్దెనిమిది మెట్ల ముందు గౌరమ్మను చేసి కలశ పూజ చేశారు. అయ్యప్ప సోదరులైన అగ్రజా గణాధిపతి గణపయ్యకు, సుబ్రహ్మణ్యం స్వామికి అష్టోత్తర నామాలతో పూజలు చేశారు. అనంతరం హరిహర పుత్రుడైన అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన రోజు బుధవారం కావడంతో ఉదయం పంచామృతాలతో అభిషేకం చేశారు. కన్నె స్వాములతో పద్దెనిమిది మెట్లపై పెట్టిన దీపాలను వెలిగించారు. శ్రీ వైకుంఠ సీతారామా చంద్రస్వామి వారి ఆలయం అధ్యక్షులు సారంపెల్లి రాంరెడ్డి పీఠం గురుస్వాములు ఎస్వీ నాయుడు, అశోక్ నాయుడు ఆధ్వర్యంలో అయ్యప్ప సోదరుల భజన పాటలతో అలరించారు. మహపడి కార్యక్రమంలో గురుస్వాములు భక్తి రంజింప చేసే పాటలు పాడి స్వాములకు ఉత్తేజాన్ని నింపారు. దుర్గామాత, శివయ్య, అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు భక్తిలో లీనమై అయ్యప్ప స్వామిని మేలుకొల్పే విధంగా పెడతుల్లు ఆడుతూ నృత్యాలు చేశారు. గురు స్వాములు పాడిన భజన పాటలకు మాల ధరించిన స్వాములు, మాల ధరించని భక్తులతో మండపం అంతా అయ్యప్ప శరణు ఘోషతో సందడి వాతావరణం నెలకొంది. అర్చకులు బాలాజీ శర్మ గురు స్వామి దంపతులు రాత్రి 10 గంటలకు మహాపడి వెలిగించిన అనంతరం స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం వివిధ పీఠాల నుండి వచ్చిన గురుస్వాములను శాలువాతో సత్కరించారు.

**అలవోకగా తీసుకెళ్లేందుకు వీలుగా పదునెట్టెంబడి...**

శ్రీ వైకుంఠ సీతారామా చంద్రస్వామి వారి ఆలయం అర్చకులు గురుస్వామి బాలాజీ శర్మ దాతల సహకారంతో పంచలోహ విగ్రహాలు, ఆకర్షణీయంగా పదునెట్టంబడి తయారు చేయించారు. పదునెట్టంబడితో పాటు పంచలోహ విగ్రహాలు కూడా అందిస్తున్నామని అర్చకులు తెలిపారు. మహా పడి పూజలు నిర్వహించుకునే స్వాములు ఎక్కడికైనా అలవోకగా తీసుకెళ్లేందు అనువుగా ఉన్నాయన్నారు. ఎవరికైనా కావాలంటే అర్చకులు బాలాజీ శర్మ వచ్చి ఉచితంగా మహాపడి పూజలు చేస్తానని అర్చకులు మీడియాకు తెలియజేశారు.

# లిదాడులకు భయపడేది లేదు యువజన కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గం అధ్యక్షులు బద్దం పోతారెడ్డి

బోథ్ నవంబర్ 13(నిజం న్యూస్ ప్రతినిధి ):ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లో నిన్న కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణి సందర్భంగా ప్రోటోకాల్ లేని వ్యక్తులు వేదిక పై కూర్చోవడం గురించి సంబంధిత అధికారులను అడిగితే కాంగ్రెస్ నాయకులపై దాడి చేయడం హేయమైన చర్య అని ఆ విషయానికి సంబందించి యువజన కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గం అధ్యక్షులు బద్దం పోతారెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బోథ్ లో నిన్న జరిగిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ప్రోటోకాల్ కు సంబందించి కాంగ్రెస్ నాయకులు అధికారులను అడగగా అక్కడ లబ్ధిదారులు మహిళలు ఉన్నారన్న విషయం మర్చిపోయి కొంతమంది బిఆర్ ఎస్ నాయకులు ఏకంగా కుర్చీలు లేపి టేబుల్ లను తన్నుతూ కాంగ్రెస్ నాయకులపై దాడికి పాల్పడటం రౌడీల్లా వ్యవహరించడం సిగ్గు చేటని ఇలాంటి వ్యక్తుల వలన రాజకీయనాయకులంటే ప్రజలు చీదరించుకునే పరిస్థితి



ఏర్పడుతుందని అన్నారు. ఇకనుండి బోథ్ నియోజకవర్గం లో రౌడీయిజాన్ని సాగనివ్వమని మరొక్క సారి ఇలాంటి దాడులకు పాల్పడితే యువజన కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని ఊర్లల్లో కూడా తిరగనివ్వరిని హెచ్చరించారు.చేతనైతే అభివృద్ధి కి సహకరించండి కానీ ప్రజలను భయబ్రాంతులకు గురిచేయకండి అని హితవు పలికారు.

# మనబడి -మన నీరు కార్యక్రమం

ఇచ్చోడ నవంబర్ 13,(నిజం చెపుతాం) మండల కేంద్రంలోని సిరిచెల్మ గ్రామం లో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మనబడి - మన నీరు (జల్ సంఛాయ్ జల్ భాగిధరి) కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణము నుండి ర్యాలీగా బయలుదేరి ప్లకార్డులను ప్రదర్శించి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా మన బడి - మన నీరు సభను పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసుకొని నీటి ఆవశ్యత గురించి, ఇంకుడు గుంతల నిర్మాణం గురించి, భావితరాలకు నీరును అందించాలని ముఖ్య విషయంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. దీని ద్వారా భూగర్భంలో నీటిమట్టం పెరిగి పుష్కలంగా మనకు నీరు బావులలో గాని, చెరువులలో గాని, చేతి పంపులలో గాని, నీళ్లు పుష్కలంగా ఉంటాయి అని తెలిపారు. అలాగే ప్రాథమిక కొన్నత పాఠశాలలో ఇంకుడు గుంత భూమి పూజ కార్యక్రమం చేయశారు..ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఆత్మ కమిటీ డైరెక్టర్ షేక్ గౌషోద్దీన్. ఎండి ఏక్బాల్ వివిధ పార్టీల నాయకులు, స్థానిక స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ ,స్థానిక పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాలు, అధికారులు, కారోభారీ. గ్రామస్తులు. తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళకు రక్తదానం

నేరడిగొండ నవంబర్ 13( నిజం న్యూస్, రిపోర్టర్ ): ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కౌఠ (బి) గ్రామానికి చెందిన భారత అనే మహిళకు రోడ్డు ప్రమాదం లో కాలుకి బలమైన గాయం అవడం వలన - అదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో శాస్త్ర చికిత్స నిమిత్తం అత్యవసరంగా (ఓ పాజిటివ్) రక్తం అవసరం కాగా - ప్రమాదానికి గురైన మహిళ కుటుంబ సభ్యులు వెంటనే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నేరడిగొండ మండల్ కోఆర్డినేటర్ కుంట కిరణ్ కుమార్ రెడ్డి నీ సంప్రదించిగా ఆయన వెంటనే బరంపూర్ గ్రామానికి చెందిన యువకుడితో రక్తం ఇప్పించడం జరిగింది.రక్తం ఇప్పించిన కిరణ్ కుమార్ రెడ్డి కి రక్తం ఇచ్చిన యువకుడికి - వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.



# దాడులకు భయపడేది లేదు

**- బోథ్ నియోజకవర్గం లో రౌడీయిజానికి చోటు లేదు**

**- ఇచ్చోడ మండల ఏఎంఎస్సి మార్కెట్ చేర్మెన్ కుంరం సత్యవతి కోటేశ్వర్**

ఇచ్చోడ నవంబర్ 13,(నిజం చెపుతాం):ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లో నిన్న కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణి సందర్బంగా ప్రోటోకాల్ లేని వ్యక్తులు వేదిక పై కూర్చునివ్వడం సమంజసం కాదన్నారు. ఇచ్చోడ మండల ఏఎంసి మార్కెట్ చేర్మెన్ సత్యవతి కోటేశ్వర్ గురువారం విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బోథ్ లో నిన్న జరిగిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ప్రోటోకాల్ కు సంబందించి కాంగ్రెస్ నాయకులు అధికారులను అడగగా అక్కడ లబ్ధిదారులు మహిళలు ఉన్నారన్న విషయం కూడా మర్చిపోయి కొంతమంది బిఆర్ ఎస్ నాయకులు ఏకంగా కుర్చీలు లేపి టేబుల్ లను తన్నుతూ కాంగ్రెస్ నాయకులపై దాడికి పాల్పడటం రౌడీల్లా వ్యవహరించడం సిగ్గు చేటని అన్నారు.ఇలాంటి వ్యక్తుల వల్ల రాజకీయనాయకులం అంటే ప్రజలు చీదరించుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇకనుండి బోథ్ నియోజకవర్గం లో రౌడీయిజాన్ని సాగనివ్వమని మరొక్క సారి ఇలాంటి దాడులకు పాల్పడితే ఇచ్చోడ మండల కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని ఊర్లల్లో కూడా తిరగనివ్వరిని హెచ్చరించారు.చేతనైతే అభివృద్ధి కి సహకరించండి కానీ ప్రజలను భయబ్రాంతులకు గురిచేయకండి అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇచోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చేర్మెన్ కొత్తూరి లక్ష్మణ్ , బోథ్ నియోజకవర్గ మైనారిటీ చేర్మెన్ ముస్తఫా ,వైస్ చేర్మెన్ బద్దం పురుషోత్తం రెడ్డి , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మునేశ్వర్ క్రాంతి కిరణ్, ఇచ్చోడ మండల్ మైనారిటీ అధ్యక్షులు షేక్ రషీద్, మాజీ ఎంపిటిసి జహిద్, సీనియర్ నాయకులు ,మునేశ్వర్ ,కోటేష్ షేక్ మహబూబ్ ,మాజీత్ ఖాన్ తదితరు పాల్గొన్నారు.




# మన బడి మన జలం కార్యక్రమన్నీ ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ నవంబర్ 13(నిజం న్యూస్ రిపోర్టర్ ): ఈ రోజు నేరడిగొండ మండలంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో నిర్వహించిన మన బడి మన జలం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ ఇంకుడు గుంతల నిర్మాణనికి భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన వేదికపై బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలతో ప్రతి పల్లెల్లో ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోలి అని అన్నారు. నీటి వడిసి పెట్టుకుంటేనే భవిష్యత్తులో మరింత మంచి ప్రయోజనాలు ఉంటాయి అని అన్నారు. ఈ మహొాథర కార్యక్రమం నాడు కేసీఆర్ నాయకత్వంలో మొదలు పెట్టడం జరిగింది అని అన్నారు నాడు కేసీఆర్ గారు ముఖ్యమంత్రి గా ఉన్నపుడు మన ప్రాంతంలో చాలా చోట్ల చెక్యంలు ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణాలు మొదలు పెట్టారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సబ్లె సంతోష్, ఏలేటి రవి రెడ్డి, గాడ్గే సుభాష్, రెడ్డి,ఎంపీపీ రాథోడ్ సజన్ అధికారులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఉన్నారు.





# తారుకు మోక్షమేప్పుడో ?


తలమడుగు నవంబర్ 13( నిజం చెపుతాం ప్రతినిధి ): అది మండల కేంద్రం లో ని ప్రధాన రహదారి కానీ కొన్ని మారుమూల గ్రామాల్లో ఉండే గుంతల తో ఉండే మట్టి రోడ్డు లాగా ఉండేది అదే తలమడుగు మండల కేంద్రం లోని ప్రధాన రహదారి ఈ రహదారి పూర్తి స్థాయి లో అవడానికి ఇంకా మోక్షం లభించడం లేదు అధ్వనంగా ఉన్న రహదారి ని బాగు చెయ్యాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు అలాగె అధికారులను నాయకులను పలుమార్లు కలసి విన్నవించాగా ఎట్టకేలకు ఆ రహదారి నిర్మాణానికి ముందడుగు పడింది రోడ్డు ఎత్తు పల్లాలు సరి చేసి దొడ్డు కంకర వేశారు హమ్మయ్య ఇక నుండి రోడ్డు బాధలు ఉండవ్ అని సంతోష పడ్డారు ప్రజలు కానీ వారి ఆ సంతోషం ఎక్కువ కాలం నిలువ లేదు కేవలం దొడ్డు కంకర వేసి రోడ్డు ను వదిలేశారు దింతో ప్రయాణం మళ్ళీ



మొదటికి వచ్చింది కంకర దారి దుమ్ము దూళి లో ప్రయాణం చెయ్యడం తో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా తారు రోడ్డు వేసి ప్రజలకు రోడ్డు బాధలు తప్పించాలని పలువురు వేడుకుంటున్నారు

# పెద్దపులి సంచారీస్తుంది జాగ్రత్త

ఇచ్చోడ నవంబర్ 13,(నిజం చెపుతాం): సిరికొండ మండలంలోని సత్మోరి పరిధిలో పెద్దపులి సంచరిస్తున్నట్లు కవ్వాల్ టైగర్ జోన్ ఎఫ్ అర్ వో నాగసామి తెలిపారు. గురువారం గ్రామంలో పులి హతమార్చిన ఆవును, పులి ఆనవాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్మేరి కుంటగూడ పరిసరాలలో పెద్దపులి పాదముద్రాలు, అనవాళ్లు గుర్తించినట్లు తెలిపారు. రైతులు, కూలీలు పొలాల్లో పనులు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు ఇంటికి తిరిగి రావాలని, అలాగే



పెద్దపులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు కూడా తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులపై దాడులు చేయడం సిగ్గుచేటు

**- సోనాల మండల కాంగ్రెస్ నాయకులు**

ఇచ్చోడ నవంబర్ 13,(నిజంచెపుతాం): నిన్న ఏదైతే కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపకం లో బోథ్ రైతు వేదిక లో బిఆర్ఎస్ నాయకులుఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ నాయకులపై దాడులు చేసిన సందర్భంగా గురువారం సోనాల మండల కేంద్రంలో నీ కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో బత్తుల రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కాంగ్రెస్ నాయకుల పైన ఉసిగొలిపి దాడులు చేయించడం చాలా సిగ్గుచేటు అని అన్నారు.ఈ దాడుల వల్ల ప్రజలుభయాందోళనలకుగురవుతున్నారని అన్నారు. ఇన్ని సంవత్సరాలలో ఇలా దాడులు చేసే సంస్కృతి అయిన బోథ్ గడ్డపై లేదని పేర్కొన్నారు. బోథ్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అనిల్ జాదవ్ ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ సంస్కృతి పెరిగిపోతుందని, రాబోయే రోజుల్లో మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని తెలిపారు.కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని తగిన బుద్ధి చెబుతారని, డిమాండ్ చేస్తూ హెచ్చరిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్, సీనియర్ నాయకులు గాజుల పోతన్న, కసిరే పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు జుంగాల భోజన్న, రామయి రాము,పిఎసిఎస్ డైరెక్టర్ పోశెట్టి, మాజీ సర్పంచ్ వినోద్, బలి రామ్, అమృత్ రావ్ పటేల్, సంతోష్ రెడ్డి, సాగర్, రాథోడ్ సురేష్, మాధవరావు పటేల్, ఆత్మ డైరెక్టర్ శ్రీధర్ ముండే, శ్రీనివాస్, బాలాజీ, సోమన్న, సంఘ పాల్, మహమూద్ , తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ నవంబర్ 13(నిజం న్యూస్, రిపోర్టర్ ): ఈ రోజు నేరడిగొండ మండలంలోని తమ నివాసంలో నేరడిగొండ మండలంలోని వడుర్ గ్రామానికి చెందిన సయ్యద్ జాహెరా బేగం గారికి 20,500 రూపాయలు మరియు సొనల మండలంలోని గుట్టపక్క తండా గ్రామానికి చెందిన సరక్వార్ సరిత గారికి 60.000 వేల చెక్కును వారికి అందించారు. వీరితో పాటు మండల నాయకులు సబ్లె సంతోష్ కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.



# ప్రతీ నీటి చుక్కను ఒడిసి పట్టాలి మానవ మనుగడను మొరుగు పరచాలి


**- మన బడి మన జలం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్**

ఇచ్చోడ నవంబర్ 13,(నిజం చెపుతాం):మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం నిర్వహించిన మన బడి మన జలం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ ఇంకుడు గుంతల నిర్మాణనికి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ నీటి చుక్కను ఒడిసి పట్టాలి మానవ మనుగడను మొరుగు పరచాలి అని పేర్కొన్నారు. నీటిని ఒడిసి పట్టడం వల్ల ప్రకృతిని కూడా కాపాడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు అభిమానులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గంగయ్యకు ప్రజా సేవలోనే ఆనందం

నేరడిగొండ నవంబర్ 13( నిజం న్యూస్, రిపోర్టర్) ఉరుకుల పరుగుల జీవితంలో ఎవరి హడావుడి వారిదే. పక్క వారిని పట్టించు కునే తీరికే ఉండటం లేదు. ఇలాంటి తరుణంలో మనకు ఎంతో ఇచ్చిన సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని తలచి పక్కవారికి ఇబ్బందులు ఉండవద్దని పాటుపడు తున్నారు. ఓ చిరు వ్యాపారి కొయ్యడి గంగయ్య. ఆయనది ఆది లాబాద్ జిల్లా నేరడిగొండ మండలం కుప్టి గ్రామం అక్కడ ఆయనకు ఒక చిన్న కిరాణా దుకాణం ఉంది. మండ లంలోని కుప్టి, కుమారి, తర్నం తదితర గ్రామాల ప్రజలు నిత్యం రాక పోకలు సాగించేందుకు కుప్టి ప్రయాణ ప్రాంగణం వద్ద వేచి ఉంటారు. చీకటి పడితే చాలు ప్రయాణికులు ఎక్కడికి వెళ్లాలి అని తెలుసుకొని వారి ఇంటి వారికి ఫోన్ చేసి మీ వారు వచ్చారు.అని చెప్పి తెలియజేసి వారికి బైకు పంపుతారా లేదా ఆటో మాట్లాడి పంపించాలా అని తెలియజేస్తారు. స్థానిక బస్టాండ్ సమీపంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. వారి బాధలను గమనించిన గంగయ్య నాలుగేళ్ల కిందట మరుగుదొడ్డి నిర్మించారు.కుప్టి వద్ద నాటిన మొక్కలకు రోజు మొక్కలకు నీటిని పడుతూ పార్కుల తయారు చేశారు. ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. గంగయ్య చేస్తున్న మంచి పనిని చూసి ప్రతి రోజూ మరుగుదొడ్డి కోసం నీళ్లను ఆయనే సమకూరుస్తారు. పరిశుభ్రత బాధ్యత స్వయంగా నిర్వహిస్తారు. ప్రయాణికుల దాహం తీర్చడానికి ఆయన దుకాణంలో ఒక ఫ్రిజ్జు ఏర్పాటు చేసి ఉచితంగా నీరందిస్తున్నారు. ఉగాది, ఆంగ్ల నూతన సంవత్సరం రోజున ఏటా స్థానిక ఎమ్మెల్యేను ఆహ్వానించి ఆయనతో మొక్కలు నాటిస్తారు. అనంతరం వాటికి రక్షణ కంచెలు స్వయంగా ఏర్పాటు చేసి, నిత్యం నీళ్లు పడుతూ వాటిని కంటికి రెప్పలా రక్షిస్తున్నారు. మహిళల ఇబ్బందులు చూడలేకనే మరుగుదొడ్లు నిర్మించానని. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఫ్రిజ్జు ఏర్పాటు చేశానని గంగయ్య ఆనందంగా చెబుతున్నారు.



# ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలి

తలమడుగు నవంబర్ 13( నిజం చెపుతాం ప్రతినిధి ): మానవ మనుగడ కు నీరు ప్రదానం ప్రతి ఒక్కరు నీటిని ఒడిసి పట్టాలని మండల విద్యాధికారి వెంకట్రావ్ అన్నారు గురువారం జిల్లా కలెక్టర్ ప్రారంభించిన మన బడి మన నీరు కార్యక్రమం లో భాగంగా మండల పరిషత్ పాఠశాల ఆర్లి కె గ్రామం లో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టారు ముందుగా విద్యార్థులు గ్రామ కూడలి నుండి పాఠశాల వరకు ర్యాలీ లో నీటి ప్రాముఖ్యత గురించి తెలిపే నినాదాలు చేశారు నీరు పరిమిత మైనదని పొదుపుగా వాడడమే కాకుండా భూగర్భ జలాలను పెంచడం కోసం ఇంకుడు గుంతల నిర్మాణం బోరివెల్ రీఛార్జ్ పిట్స్ నిర్మించ వలసిన అవసరం ఉందని తద్వారా భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఉంటుందని ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవలసిన అవసరం ఉందని తెలిపారు ఈ కార్యక్రమం లో ఇంచార్జీ ప్రధాన ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి




విఠల్ గ్రామస్థులు యువకులు ఉపాధ్యాయులు పాఠశాల చైర్మెన్ గ్రామ పంచాయతీ కార్యదర్శి టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో తైవాన్ బృందం భేటీ

తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని తైవాన్ ప్రతినిధి బృందానికి ముఖ్యమంత్రి తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా భారత్‌లో తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని తైవాన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి తైవాన్ బృందానికి వివరించారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు.

# రజకులను ప్రభుత్వం ఆదుకుంటుంది -ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు నవంబర్ 13(నిజం చెప్పుతాం) రజకుల సమస్యల పరిష్కారాన్నికి కృషి చేస్తానని యశస్విని రెడ్డి అన్నారు.తొర్రూర్ పట్టణలోని రజకులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రంను పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యక్రమం ఎమ్మెల్యే యశ్విని రెడ్డి కి అందజేశారు.గత ప్రభుత్వంలో మంజూరు అయిన దోబీ ఘాట్ నిర్మాణం పూర్తి అయిన ఇప్పటి వరకు కరెంట్ లేక ప్రారంభానికి నోచుకోలేదు.గతంలో మంజూరు అయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టాలని.రజకులకు గతం ఇచ్చిన 250 యూనిట్ల ఉచిత కరెంటు బిల్లును విషయం పైన చొరవ చూపాలి అని ఎమ్మెల్యేకి వినతి పత్రం రజక సంఘం సభ్యులు అందచేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... దోబీ ఘాట్ కి ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసి దోబీఘాట్ ని త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. పై సమస్యలపై దశలవారీగా చర్యలు చేపట్టి అన్ని విధాలుగా రజకులను ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సత్తయ్య,వెంకన్న, వెంకటేష్, రాజు, మధు, మల్లేష్,చంటి, శ్రవణ్, ప్రవీణ్, నరేష్,కార్తీక్, మనోజ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఖరీదైన కార్లలో రాత్రి సమయాలలో మేకల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాన అరెస్టు

**- వివరాలు వెల్లడించిన దేవరకొండ ఎఎస్పి మౌనిక ఐపిఎస్**

**- వీరివద్ద నుండి లక్ష ఇరవై వేల రూపాయల నగదు , ఐదు సెల్ ఫోన్లు మరియు 36 లక్షల విలువ గల 3 కార్లు సీజ్**

**- గతంలో వీరు 30కి పైగా నేరాలలో నిందితులు.**

చింతపల్లి నవంబర్ 13 నిజం చెపుతాం.

గత కొంత కాలంగా జిల్లా లో మేకలు మరియు గొర్రెలు దొంగతనం జరుగుతున్న నేపద్యంలో గౌరవ జిల్లా ఎస్పీ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఇట్టి దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులపై నిఘా ఉంచి పట్టుబడాలని ఆదేశించగా గురువారం తెల్లవారుజామున సుమారు 04.00 గంటల ప్రాంతంలో చింతపల్లి పోలీస్ వారు చింతపల్లి ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీ చేపడుతున్న సమయంలో వారిని చూసి ఒక స్కార్పియో కారు ఏపీ 37బీజ్ 5666 వాహనం వారి నుండి తప్పించుకొని పోవడానికి ప్రయత్నించగా వెంటనే చింతపల్లి పోలీస్ వారు అట్టి వాహనాన్ని పట్టుబడించి అందులో ముగ్గురు మగవారు, ఇద్దరు మహిళలు ఉన్నారు. వారిని మా వద్ద ఉన్న ఫింగర్ ప్రింట్ స్కానర్ తో చెక్ చేయగా వారిపై గతంలో మేకల దొంగతనం కేసులు ఉన్నట్టు తేలింది. వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు 1) అమ్మలూరి విజయ ప్రసాద్ 2) దాసర్ల వినోద్ కుమార్ 3) గుంజ కార్తీక్ ఏ చిన్న 4) సంపంగి శారద 5) అమ్మలూరి నందిని ఏ బేబీ వీరి పైన గతంలో నల్గొండ రూరల్ పిఎస్, కనగల్, చండూర్, విజయపురి, నార్కట్పల్లి, నల్గొండ 2 టౌన్, మర్రిగూడ, దేవరకొండ, శాలిగౌరారం, నాంపల్లి, మునుగోడు, చింతపల్లి పిఎస్ లలో మేకల దొంగతనాల నేరాలలో నిందితులు. వీరు గతంలో జైలుకు వెళ్ళినా బైలు పై వచ్చిన ప్రవర్తన మార్చుకోకుండా తిరిగి నేరాలు చేయాలనీ నిర్ణయించుకున్నారు.

అనుకున్న ప్రకారంగా వీరికీ పరిచయం ఉన్న వారందరూ కలిసి గ్యాంగ్ లుగా ఏర్పడి ఎవరికీ అనుమానం రాకుండా ఖరీదైన కార్లలో వచ్చి పగటి పూట రెక్కి నిర్వహించి రాత్రి సమయాలలో ఖరీదైన కార్లలో వచ్చి మేకలను కార్లలో వేసుకొని మేకల దొంగతనాలకు పాల్పడుతుంటారు. పట్టుబడిన నేరస్థులు చెప్పిన వివరాల ప్రకారంగా చింతపల్లి, దేవరకొండ, గుడిపల్లి, కల్వకుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో మేకల దొంగతనాలకు పాల్పడినట్టు తెలిపారు. వీరు దొంగలించిన మేకలను సంతలలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసుకుంటారు.ఇట్టి నేరాలలో సంబంధించి నిందితుల నుండి లక్ష ఇరవై వేల రూపాయల నగదు మరియు 36 లక్షలు విలువచేసే మూడు ఖరీదైన కార్లను సీజ్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది.

పట్టుబడిన నేరస్థుల వివరాలు:

1) అమ్మలూరి విజయ్ తండ్రి: అమ్మలూరి స్వామి, వయస్సు: 25 సంవత్సరాలు, కులం: మాదిగ, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: ఎస్సీ కాలనీ దైద గురజాల మండలం పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

2) దాసర్ల వినోద్ కుమార్ ఏ కోటి తండ్రి: చద్రయ్య, వయస్సు: 28 సంవత్సరాలు, వృత్తి: కూలి, నివాసం: నిడుమనూరు నల్లగొండ జిల్లా.

3) గుంజ కార్తీక్ తండ్రి గోపాల్ వయస్సు 20 సంవత్సరాలు కులం వడ్డెర వృత్తి చికెన్ షాప్ వర్కర్ నివాసం రాంనగర్ కాలనీ నిడమనూరు నల్లగొండ జిల్లా

4) సంపంగి శారద భర్త: వెంకన్న, వయస్సు: 40 సంవత్సరాలు, కులం: వడ్డెర, నివాసం: అలీనగర్, చెక్ పోస్ట్ 14 మైలు రాయి అనుముల మండలం.

5) అమ్మలూరి నందిని ఏ బేబీ భర్త విజయ్ ప్రసాద్ వయస్సు 26 సంవత్సరాలు కులం వడ్డెర వృత్తి కూలీ నివాసం దయదా గ్రామం గురజాల మండలం పల్నాడు జిల్లా6) సంపంగి వెంకటేష్ 7) శబరిష్

(ఇట్టి దొంగల ముఠాలోని ఇద్దరు సభ్యులు సంపంగి వెంకటేష్ మరియు శబరిష్ పరారీలో ఉన్నారు).ఇట్టి ముఠా సభ్యులను దేవరకొండ ఎఎస్పీ పర్యవేక్షంలో పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన నాంపల్లి సిఐ రాజు,చింతపల్లి ఎస్సై రామ్మూర్తి, చింతపల్లి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సైదులు, కానిస్టేబుల్స్ చరణ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, విజయ్ హొంగార్డులు శేఖర్ సిబ్బందిని జిల్లా ఎస్.పి.ప్రత్యేకంగా అభినందించి దేవరకొండ ఏఎస్పీ రివార్డును అందజేశారు.




# అది మా చట్టబద్ధమైన భూమి: పవన్‌పై మిథున్ రెడ్డి ఫైర్

**- పెద్దిరెడ్డి భూకబ్జాలపై పవన్ కల్యాణ్ ఏరియల్ సర్వే**

**- విచారణ జరపాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి**

**- పవన్ ఆరోపణలపై స్పందించిన ఎంపీ మిథున్ రెడ్డి**

**- చేసిన ఆరోపణలు నిరూపించాలని డిమాండ్**

**- ఆ భూమి 2000లోనే చట్టబద్ధంగా కొన్నామన్న మిథున్ రెడ్డి**



డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములు ఆక్రమించారంటూ పవన్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఆ ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి తూర్పు కనుమల పరిధిలోని మంగళం పేటలో అటవీ భూములను ఆక్రమించారని ఆరోపిస్తూ డిప్యూటీ సీఎం పవన్ హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ భూ కబ్జాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమగ్ర విచారణ జరిపించాలని కూడా ఆయన కోరారు.పవన్ కల్యాణ్ ఆరోపణలపై పెద్దిరెడ్డి కుమారుడు, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "పవన్ కల్యాణ్ గారూ, గతంలో ఎర్రచందనం విషయంలో మీరు చేసిన వ్యాఖ్యలు గుర్తున్నాయా? ఇప్పుడు హెలికాప్టర్‌లో నుంచి మీరు చూపించిన భూమి మా చట్టబద్ధమైన సొత్తు. ఆ భూమిని మేము 2000 సంవత్సరంలోనే కొనుగోలు చేశాం" అని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. తమపై చేసిన ఆరోపణలు నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు.